చాకలి ఐలమ్మకు ఘన నివాళి



చేర్యాలలో చాకలి ఐలమ్మ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



కొమురవెల్లిలో నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



దుబ్బాకలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

చేర్యాల(సిద్దిపేట): జమిలి ఐనా, సాధారణ ఎన్నికలైనా రాష్ట్రంలో మూడోసారి సీఎం కేసీఆరే అని, జనగామ ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించేది నేనే అని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన ఐలమ్మ చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మహిళలు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తమ వంతు పాత్ర పోషించారన్నారు. జమిలి ఎన్నికలైనా, సాధారణ ఎన్నికలైనా రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చేది కేసీఆర్ సర్కారేనని, జనగామ ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించేది తానేనన్నారు. ఈసారి జనగామ బీఆర్ఎస్ టికెట్ తనదేనని, ఇద్దరు ఎమ్మెల్సీలను మంత్రి కేటీఆర్ కట్టడి చేశారన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే ఉన్నచోట సమస్యలు సృష్టించొద్దని సూచించినట్లు తెలిపారు. ఈనెల 15వ తేదీన సీఎం కేసీఆర్ జనగామ గవర్నమెంట్ మెడికల్ కాలేజీని ప్రారంభించనున్నారని తెలిపారు. కార్యక్రమానికి పట్టణ కేంద్రంతో పాటు చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాల నుంచి పెద్దఎత్తున పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య, రజక సంఘం నాయకులు అంజయ్య, సంజీవులు, కరుణాకర్, యాదగిరి పాల్గొన్నారు.

పోరాటయోధురాలు..

దుబ్బాక: నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం దుబ్బాకలోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమయంలో బీజేపీ నాయకులు తదితరులున్నారు.

ఐలమ్మ పోరాట స్ఫూర్తితో పనిచేయాలి

కొమురవెల్లి(సిద్దిపేట): తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో నేటి యువతరం పని చేయాలని సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డిపిలుపు నిచ్చారు. ఆదివారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కొమురవెల్లి, రాంసాగర్ గ్రామాలలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాంసాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, మండల నాయకులు వుల్లంపల్లి సాయిలు, తాడూరి మల్లేశం, మేకల కృపాకర్, ఆరుట్ల రవీందర్, కరోళ్ల ఎల్లయ్య, సార్ల యాదయ్య పాల్గొన్నారు.

గజ్వేల్‌రూరల్: నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీరవనిత చాకలి ఐలమ్మ అని రజక సంఘం నాయకులు పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆమె విగ్రహాలకు, చిత్రపటాలకు రజక సంఘాల నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎం, బీఎస్పీల ఆధ్వర్యంలోనూ, మండల పరిధిలోని అక్కారం, ధాతర్‌పల్లి గ్రామాల్లోనూ చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. గజ్వేల్‌లో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, రజక సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీధర్, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కిష్టాపూర్‌లో విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలం చిన్న కిష్టాపూర్ గ్రామంలో ఆదివారం వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని విగ్రహం ఏర్పాటుకు రజక సంఘం రాష్ట్ర నాయకుడు ర్యాగల్ల దుర్గయ్య శంకుస్థాపన చేశారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ పిస్క అమరేందర్, ఎంపీటీసీ భూములుగౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు అజీమొద్దీన్, నాయకులు ఎల్లేశ్, శ్రీధర్, పీఎస్ఆర్ ట్రస్టు నిర్వాహకుడు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది

- అలయెన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ సోమ వనజ



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అలయన్స్ క్లబ్ సభ్యులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని అలయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ సోమ వనజ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ భవిష్యత్ ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు. కార్యక్రమంలో అయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

'ప్రభుత్వాలకు ప్రజలే గుణపాఠం చెబుతారు'

బెజ్జంకి(సిద్దిపేట): ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తూ అధికారమే ధ్యేయంగా పనిచేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెబుతారని కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ ఇన్‌చార్జి కవ్వంపెల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని రేగులపల్లెలో ఆదివారం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పార్టీలో చేరిన వారిని సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, పులి కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

బంజరలో పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ



విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న వైస్‌ఎంపీపీ, సర్పంచ్‌లు

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని మరుమాముల గ్రామ పరిధిలోని బంజరలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ మల్లిపెద్ది సుమలత మల్లేశం, సర్పంచ్ సుందరగిరి స్రవంతి, పర్ష రాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక పరివర్తన యాత్ర ప్రారంభం



బేగంపేటలో యాత్రను ప్రారంభిస్తున్న నాయకులు

రాయపోలు(దుబ్బాక): భారత రాజ్యాంగ లక్ష్యాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని పలు సంఘాల నేతలు అన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో పది రోజుల పాటు సాగే సామాజిక పరివర్తన యాత్ర ఆదివారం రాయపోలు మండలం బేగంపేటలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయా సంఘాల నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి యాత్రను ప్రారంభించారు. యాత్ర బేగంపేట నుంచి అప్పాయపల్లి, దొడ్లపల్లి, వడ్డేపల్లి, సయ్యద్‌నగర్, రామారం, గొల్లపల్లి తదితర గ్రామాలమీదుగా సాగింది. కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త వెంకట్‌రెడ్డి, డీబీఎఫ్, బహుజన్ క్రాంతి మోర్చా తదితర సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూరంపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



కమిటీ సభ్యులకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న పడాల రాములు

దౌల్తాబాద్(దుబ్బాక): మండలంలోని సూరంపల్లిలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా తలారి నర్సింహులు, ఉపాధ్యక్షుడిగా రాంచంద్రం, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మయ్య, ఎస్సీ విభాగం అధ్యక్షుడిగా బాలకిషన్, ఓబీసీ అధ్యక్షుడిగా రాజయ్య, కిసాన్ విభాగం అధ్యక్షుడిగా లింగం ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు మిద్దెల స్వామి, మల్లారెడ్డి, సంపత్‌రెడ్డి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ సాక్షిగా..



అపరిశుభ్రంగా ఉన్న విగ్రహ పరిసరాలు

చేర్యాల(సిద్దిపేట): మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణకు రూ.లక్షలు ఖర్చు చేస్తున్నారు. పారిశుద్ధ్య నిర్వహణపై అధికారుల ఎంతనిర్లక్ష్యంగా ఎంతగా ఉందో ఈ ఫోటో చూస్తే అర్థమవుతుంది. నిత్యం ఏదో ఒక కార్యక్రమానికి వేదికగా ఉండే అంబేడ్కర్ విగ్రహం పరిసరాలు చెత్తాచెదారంతో నిండిపోయాయి.

ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలను విజయవంతం చేయండి

హుస్నాబాద్: హుస్నాబాద్ మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంఈఓ దేశిరెడ్డి ఆదివారం తెలిపారు. ఈనెల 11, 12 తేదీల్లో మండల స్థాయి వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

నలభై ఏళ్ల కలలు నిజమయ్యాయి

- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో కరెంటు ఇవ్వడంలేదు
- రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు



మందపల్లిలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేటఅర్బన్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు నినాదాలుగా ఉన్న కలలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఒక్కొక్కటిగా నిజం చేసుకొని కళ్ల ముందు సాక్షాత్కారం చేసుకున్నామని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి, మిట్టపల్లి, వెల్కటూరు గ్రామాలలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు పండించుకోవడానికి ఇబ్బందిపడ్డ మందపల్లి గ్రామస్తులు ఇప్పుడు కాళేశ్వరం నీళ్లతో పంటలు పండించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో చేయని అభివృద్ధిని తొమ్మిదేళ్లలో చేసి చూపించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. హైదరాబాద్‌కు బంజారాహిల్స్ లాగా సిద్దిపేటకు మందపల్లి మారిందన్నారు. ఈనెల 15వ తేదీన సిద్దిపేట రైల్వే స్టేషన్ వరకు ట్రయల్ రన్ నిర్వహించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో మందపల్లి సర్పంచ్ కొమ్ము రాజయ్య, జెడ్పీ వైర్ పర్సన్ రోజా శర్మ, సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు వంగ ప్రవీణ్‌రెడ్డి, మందపల్లి ఉప సర్పంచ్ రాజవెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రైవేటు పాఠశాలలు పనిచేస్తాయి

సిద్దిపేటకమాన్: పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలు సోమవారం పనిచేస్తాయని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సంపత్ ఆదివారం తెలిపారు. ట్రస్మాలోని ఓ వర్గం పాఠశాలలు సోమవారం బంద్ ఉన్నట్లు ప్రచారం చేస్తున్నారని, అన్ని పాఠశాలలు పనిచేస్తాయన్నారు. కార్యక్రమంలో భగవాన్, రమేష్, బాలకృష్ణ, సంతోష్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీస్సులు



నూతన వధూవరులతో డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్

మిరుదొడ్డి(దుబ్బాక): మిరుదొడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ తాజీ మాజీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, రాజేశ్వరీ దంపతుల కుమారుడు వివాహ వేడుకకు మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు.

కొమురవెల్లిలో..

కొమురవెల్లి(సిద్దిపేట): మండల కేంద్రంలో కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ మాజీ డైరెక్టర్ ముత్యం నర్సింహులు మేనకోడలు వివాహానికి ఆదివారం రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, స్వామి గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

అర్హులకు గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలి



మాట్లాడుతున్న ఏఐఎఫ్‌బీ రాష్ట్ర కమిటీ సభ్యుడు వంశీధర్ రెడ్డి

హుస్నాబాద్: తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం అర్హులకు మాత్రమే కేటాయించాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు గవ్వ వంశీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో కాకుండా ఎన్నికల కోసం మాత్రమే పని చేస్తుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు కొన్ని గ్రామాల్లో దరఖాస్తు చేసుకున్న వారి నుంచి కమీషన్ల రూపంలో డబ్బులు ఇస్తేనే పథకం వర్తిస్తుందని చెప్పడం సిగ్గుచేటన్నారు. పేదవారికి గృహలక్ష్మి పథకం వర్తించకుండా బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇస్తే చూస్తూ ఊరుకోబోమని వంశీధర్ రెడ్డి హెచ్చరించారు. బీసీ బంధు యూనిట్లల్లో కూడా 80 శాతం బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇవ్వడం దేనికి నిదర్శనమని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు హరికృష్ణ, రాగుల శ్రీనివాస్, సుజిత్, శ్రీనివాస్, బాలకిషన్, శ్రీమాన్ తదితరులు ఉన్నారు.

ప్రతీ కుటుంబానికి బీసీబంధు ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్

దుబ్బాక: అర్హులైన ప్రతి కుటుంబానికి బీసీబంధు సాయం అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జి.భాస్కర్ అన్నారు. ఆదివారం దుబ్బాకలో ఆయన మాట్లాడుతూ మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి బీసీ బంధు పథకాన్ని కేవలం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారని, అలా కాకుండా పారదర్శకంగా ఎంపిక చేసి అర్హులైన వారికి పథకాన్ని వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు భాస్కర్, రాజు, సాజిద్, మహేశ్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి రిలే నిరాహారదీక్షలు



దీక్ష స్థలాన్ని పరిశీలిస్తున్న జేఏసీ ప్రతినిధులు

చేర్యాల(సిద్దిపేట): చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలను సోమవారం స్థానిక పాత బస్టాండ్ వద్ద ప్రారంభించనున్నట్లు జేఏసీ చైర్మన్ రామగల్ల పరమేశ్వర్ తెలిపారు. ఆదివారం పాత బస్టాండ్ వద్ద దీక్ష స్థలాన్ని జేఏసీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాలను కలిపి రెవెన్యూ డివిజన్ చేయాలని చేస్తున్న ఉద్యమంలో భాగంగా రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ దీక్షలకు అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి, కార్మిక, కర్షక, మేధావి వర్గం మద్దతు పలికి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు ఆగంరెడ్డి, మల్లారెడ్డి, అశోక్, చిరంజీవులు, బాల్‌నర్సయ్య, శ్రీధర్, లింగం, సంజీవులు, భూమయ్య, మల్లేశం, భద్రయ్య, శ్రీనివాస్, రాములు తదితరులు పాల్గొన్నారు.

వడ్రంగి సంఘం నూతన భవనం ప్రారంభం



వడ్రంగి సంఘం నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

దుబ్బాక: పట్టణంలో నూతనంగా నిర్మించిన వడ్రంగి సంఘం భవనాన్ని ఆదివారం ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్ రావు వేర్వేరుగా ప్రారంభించారు. సంఘం సభ్యులు శాలువా కప్పి వారిని సన్మానించారు. రూ. 20 లక్షల ఎస్‌డీఎఫ్, సీడీపీ నిధులతో సంఘం భవనం నిర్మించారు.

చిన్నారి వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి

కొండపాక(గజ్వేల్): మండలంలోని దుద్దెడకు చెందిన పల్లె రవి కూతురు అమూల్య బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతోంది. వైద్యఖర్చుల నిమిత్తం డీసీసీబీ బ్యాంక్ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి రూ.20 వేలు, పీఎన్ఆర్ ట్రస్ట్ నిర్వాహకుడు పాల్కంపల్లి నరేందర్ రూ.10 వేలు ఆదివారం అందజేశారు. అమూల్య కోలుకునే వరకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామంటూ తల్లిదండ్రులు భరోసా ఇచ్చారు. సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి మహాదేవ్‌గౌడ్, నాయకులు సంపత్, నాగరాజు పాల్గొన్నారు.

గ్రామదేవతల ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి



అమ్మవారికి పూజ చేస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): గ్రామదేవతల ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా, సురక్షితంగా ఉండాలని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. ఆదివారం మద్దూరు మండలం గాగిళ్లాపూర్ గ్రామంలో బొడ్రాయి, పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవ ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించారు. పాడి పంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవార్లను కోరుకున్నామన్నారు. సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్, సర్పంచ్ బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని బేగంపేట ఉన్నత పాఠశాలలో 2004–05లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు.



ముగిసిన బండ్ల బోనాలు

చేర్యాల(సిద్దిపేట): ఏటా శ్రావణమాసం చివరి వారం పట్టణ కేంద్రంలో నిర్వహించే బండ్ల బోనాల కార్యక్రమం ఆదివారం జరిగింది. పోచమ్మకు బోనాల సమర్పణతో కార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపరాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు యూత్ సభ్యులు మహంకాళి అమ్మవారి తొట్టెల ఊరేగింపు నిర్వహించారు.

సంక్షిప్త వార్తలు

శ్రమదానం చేసిన యువకులు

బెజ్జంకి(సిదిదపేట): మండలంలోని గూడెం గ్రామంలో పవనసుత యూత్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం శ్రమదాన కార్యక్రమం చేపట్టారు. దట్టంగా పెరిగిన చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలకు తాకడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగి వీధి దీపాలు వెలగడంలేదు. దీంతో యువకులు శ్రమదానం చేపట్టి చెట్ల కొమ్మలను తొలగించారు.

కాంగ్రెస్, బీజేపీ నుంచి భారీ చేరికలు

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని గుండారం గ్రామానికి చెందిన సుమారు 150 మంది యువకులు కాంగ్రెస్, బీజేపీల నుంచి ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. బెజ్జంకి బీఆర్ఎస్ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో వారికి పార్టీ కండువా కప్పి స్వాగతించారు. దీనికి ముందు గుండారం నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, చేరికల కమిటీ కన్వీనర్ శ్రీనివాస్‌గుప్త, రామలింగారెడ్డి, గుండారం గ్రామ శాఖ అధ్యక్షుడు అంజయ్య, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.